# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 124 ప్రకాశం, మంగళవారం 03- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349




**క్రైమ్ కౌంటర్ న్యూస్....**
జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశం ఈ రోజు మధ్యాహ్నం 2 గం.కు మంగళగిరిలో నిర్వహించనున్నారు. పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గంతోపాటు పార్టీకి చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా అధ్యక్షులు, నగర అధ్యక్షులు, వీర మహిళ ప్రాంతీయ కో ఆర్డినేటర్లు, అధికార ప్రతినిధులు, సెల్ చైర్మన్లు పాల్గొంటారు......

## జయసూర్యకు ఎమ్మెల్యే ఇంటూరి అభినందనలు




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలం లోని పోకూరు ఎస్సీ కాలనీకి చెందిన దమ్ము థామస్ కుమారుడు జయసూర్యఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో విజయం సాధించి, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం సంపాదించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును జయసూర్య మర్యాదపూర్వకంగా కలవగా ఆయన అభినందించారు. ఇంకా కష్టపడి భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. జయసూర్య తండ్రి థామస్, కాలనీవాసులు పర్రే శ్రీను, దాసరి ఆదినారాయణ, బొడ్డు మధు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



**క్రైమ్ కౌంటర్ న్యూస్...**కిక్కిరిసిన రెసిడెన్సి విజయవాడజనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశానికి హాజరైన మాజీ మంత్రివర్యులు గౌరవ శ్రీ బాలినేని శ్రీనివాస్ రెడ్డి , కోసంఒంగోలు నుంచి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు బాలినేని శ్రీనివాస్ రెడ్డి గారిని కలసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది జనం అంటే వాసు అన్న వాసు అన్న అంటే జనం అని కార్యకర్తల పాల్గొన్నారు....







**మార్కాపురం పట్టణ**శాసనసభ్యులు శ్రీ కందుల నారాయణరెడ్డి , మరియు మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పులి శ్రీనివాసులు . మార్కాపురం పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి నిర్వహించిన రహదారి భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహనదారులు తప్పక ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని త్వరలో మార్కాపురం పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయబోతున్నామని అధికారులతో కలిసి మార్కాపురం పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కాపురం డిఎస్పి యు. నాగరాజు , పట్టణ సిఐ , పట్టణ ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.













**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....** విద్యుత్ షాక్ ఘటన మరల మానవత్వానికి చాటుకున్న 17వ బ్లాక్ ఇన్చార్జ్ షేక్ కరీముల్లామార్కాపురం పట్నం లో ని 17వ బ్లాక్ కు చెందిన ఆటో డ్రైవర్ లేట్ షేక్ నిజాం కుమారుడు షేక్ ఖాసీం అనే యువకుడికి విద్యుత్ షాక్ తగిలిన దుర్ఘటన అందరినీ కలచివేసింది.ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన వారు షేక్ కరీముల్లా.బాధిత యువకుడికి తక్షణ సహాయం కోసం 17వ బ్లాక్ ఇన్చార్జ్ షేక్ కరీముల్లా మరియు దాతల సహకారంతో మరలాలి రూ.105000 నగదు సహాయం చేశారు గతంలో కూడా రూ:53000 నగదు సహాయం చేసారు గుంటూరు రామచంద్ర చిన్న పిల్లలు హాస్పిటల్.అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఇంకా ఈ కుటుంబానికి సహాయం అవసరం ఉంది. ఇప్పటికే వైద్యం కోసం ఐదు లక్షల రూపాయలు ఖర్చయింది మన ప్రాంతంలోని దాతలు, స్నేహితులు, నాయకులు ముందుకు వచ్చివారి శక్తికి తగ్గట్టు ఆర్థిక సహాయం అందించాలి అని మనస్ఫూర్తిగా కోరుతున్నాం.ఇలాంటి కష్టకాలంలో మనం అందరం కలసి నిలబడితేనే బాధిత కుటుంబానికి నిజమైన బలం అవుతుంది.బాధిత యువకుడు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ప్రార్థిద్దాం. ఈ కార్యక్రమంలో 17వ బ్లాక్ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు,పఠాన్ ఆరీఫ్ ఖాన్, షేక్. ఇమ్రాన్ నాయకులు పాల్గొన్నారు

ౄాష్ట్రశీఅవ అశీ: 9290302838

17వ వార్డ్ సోషల్ మీడియా

షేక్ కరీముల్లా



**క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....**
ఈరోజు మార్కాపురం కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ,ని లికలిసి మార్కాపురం జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులకు ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలలో 4% రిజర్వేషన్ అమలు పరచాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి జిల్లా అధ్యక్షులు ముల్లా. మదర్ వలి..

వివరాలలోకి వెళితే..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులకు పలు సంక్షేమ పథకాలతో పాటు ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగాలలో 4% రిజర్వేషన్ కల్పించి అర్హులైన. దివ్యాంగులను గుర్తించి ప్రభుత్వ కార్యాలయాల్లో ఔట్సోర్సింగ్ మరియు కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ఎంతోమంది దివ్యాంగులు నిరుద్యోగులుగా అలాగే ఉండిపోయారు. ప్రతి ప్రభుత్వ శాఖలో సకలాంగులకు అవకాశాలు కల్పిస్తూ దివ్యాంగుల రిజర్వేషన్ మాత్రం అమలు పరచడం లేదు దివ్యాంగుల సంక్షేమ శాఖ కూడా అస్సలు పట్టించుకోలేదు నేటికీ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ అమలుపరచకపోవడంతో ఎంతో మంది దివ్యాంగులు వినతి పత్రాలు ఇచ్చి నేటికీ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ఇప్పటికైనా తమరు పై విషయాలన్నిటిని పరిశీలించి .దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం అర్హులైన దివ్యాంగులకు ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ బేసిక్ ఉద్యోగాలలో అవకాశం కల్పించవలసిందిగా లికోరటం జరిగింది. దీనికి సంబంధించిన ఉత్తర్వుల కాపీలను కూడా జిల్లా జాయింట్, కలెక్టర్ వారికి అందించడం జరిగింది.గాలిముట్టి.రాంబాబు,వీ. కృష్ణ,ం.న. ఆరిఫా, ఎస్. డి. సుభాని,ఖ. రంగస్వామి, సాదిక్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు..

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కావలి ఎం ఎల్ ఏ కావ్య కృష్ణారెడ్డి



**కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి,**కచేరి మెట్టలో వెలసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానము నందు జరుగు బ్రహ్మోత్సవాల సందర్భంగా కావలి శాసనసభ్యులుదగుమాటివెంకటకృష్ణా రెడ్డి" చేతులమీదుగా స్వామివారి బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను సోమవారం అవిష్కరించారు.ఈ సంవత్సరం 31వ బ్రహ్మోత్సవం కార్యక్రమం జరుగనుశీది.దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరములు నుండి ఆధ్యాత్మిక శోభతో గోవింద నామ స్మరణాలతో ఈ ఉత్సవాలు చేయడం మనందరికీ శుభ పరిణామం స్వామి వారి ఆశీస్సులు అందరికీ ఉండాలి అని అటు కొండ బిట్రగుంటలో ఇటు కచేరి మెట్టలో ఒకేసారి ఉత్సవాలు జరగటం చాలా ఆనందదాయకమని ఆలయ కమిటీ వారు ప్రతి సంవత్సరం కూడా బ్రహ్మాండమైన రీతిలో ఉ త్సవాలు చేస్తున్నారని స్వామివారిని పురవీధుల్లో ఊరేగిస్తూ ప్రజలందరికీ స్వామి వారి కృప కటాక్షాలు ఇస్తున్నారని ఈ సంవత్సరం భక్తులందరూ పాల్గొని స్వామి ఆశీస్సులు తీసుకుని ఆలయ కమిటీ వారు వచ్చిన భక్తులకు సౌకర్యాలు కల్పించాలని తమ తరుపున ఉత్సవాలకు కావలసిన సేవలు అందిస్తామని పోలీసు గాని సానిటరీ గాని విద్యుత్ పరంగా గాని తమ వంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీపాలక వర్గంఅన్నవరంవెంకటసత్యనారాయణ, నరహరి హరిబాబు, తిరువీధి ప్రసాద్, మారుతీ రావు, హనుమకుమార్, ఆలయ అర్చకులు బుట్టా శేషాచార్యులు, అలహరినరసింహారావు, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మెగా లోక్ అదాలత్ లో కేసులు రాజీ చేసుకోండి!

సీనియర్ సివిల్ జడ్జి , మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఎమ్.శోభ




**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మంకందుకూరురూరల్,** మార్చి 14 న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ లో రాజీ పడదగిన సివిల్ , క్రిమినల్ కేసులతోపాటుగా బ్యాంకు, మున్సిపాలిటీ, రెవెన్యూ కు సంబంధించిన కేసులను పరిష్కరించుకోవచ్చని కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి ,మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ఎం. శోభ ఒక ప్రకటనలోతెలియజేశారు. భారత అత్యున్నత న్యాయస్థానం రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవటాన్ని రాజమార్గంగానే పరిగణిస్తుందని కక్షిదారులు ఈ విషయాలు అవగతం చేసుకొని వివాదాలు పరిష్కరించుకోవాలని తెలిపారు. కక్షిదారులు న్యాయవాదులు పోలీసుల సహకారం పొంది సివిల్ ధావాలతోపాటు ఇరు పార్టీలు రాజీపడదగిన క్రిమినల్ కేసులను ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కేసులను ఎంత త్వరగా పరిష్కరించుకుంటే కక్షిదారులకు అంత ఉపశమనం లభిస్తుందని, సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ఈ జాతీయ మెగా లోక్ అధాలత్ ను అందరూ ఉపయోగించుకోవాలని తెలిపారు.

# మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ సతీమణి మృతి విచారణకరం




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**మండలంలోని కలవళ్ల గ్రామ మాజీ సర్పంచ్, మోదేపల్లి లక్ష్మీనారాయణ సతీమణి స్వర్గీయ ఎం. లక్ష్మమ్మ మరణించడం కడు విచారకరమని ఎమ్మెల్యే ఇంతే నాగేశ్వరరావుబాధ తప్త హృదయంతో అన్నారు. ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలను వేసి నివాళులనుర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారు: ఎంపీ రమేశ్



**క్రైం కౌంటర్ న్యూస్ :** ఢిల్లీ, ఫిబ్రవరి 2 వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపైబీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో శాంతిభద్రతలు ఉన్నాయా లేదా అనేది కేంద్ర ప్రభుత్వానికి తెలుసన్నారు. ఏపీలో కావాలనే జగన్ అండ్ కో అల్లర్లు సృష్టించారని ఫైర్ అయ్యారు. జగన్ కనుసన్నల్లోనే జోగి రమేశ్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మూడు రోజుల నుంచి ఏపీలో జరుగుతున్న పరిణామాలు చూస్తున్నామన్నారు. అంబటి, జోగి రమేశ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు ఎంపీ.

జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్..

సీఎం చంద్రబాబుది కన్‌స్ట్రక్టివ్ మోడ్.. జగన్‌ది డిస్ట్రక్టివ్ మోడ్ అని ఎంపీ రమేశ్ విమర్శించారు. కావాలనే వైసీపీ నేతలు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారని రమేశ్ ఫైర్ అయ్యారు. వైసీపీ ట్రాప్‌లో ఎవరూ పడొద్దని సూచించారు. కూటమి నేతలు ఎవరూ తప్పు చేయొద్దని కోరారు. సీఎం చంద్రబాబు ఏపీలో శాంతిభద్రతలను కాపాడుతున్నారని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో సీఎం చంద్రబాబు ఏపీలో సుపరిపాలన అందిస్తున్నారని వెల్లడించారు.

వైసీపీకి బడ్జెట్‌పై అవగాహన లేదు.. ఏపీలో ఉండే వైసీపీ నాయకులకు బడ్జెట్‌పై ఏ మాత్రం అవగాహన లేదని ఎంపీ రమేశ్ అన్నారు. మరోసారి వారు బడ్జెట్ పూర్తిగా చదువుకోవాలని సూచించారు. వైసీపీ నేతలకు ఎంతసేపూ దోచుకోవాలి, దాచుకోవాలనే ఆలోచనేనని ఎంపీ రమేశ్ విమర్శలు చేశారు.

# శాంతి భద్రతల పరిరక్షణ మహిళల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత

## ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు






**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,**కందుకూరు సబ్ డివిజన్ లోని సర్కిల్ కార్యాలయం , పలు పోలీసు స్టేషన్లను జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు సోమవారం తనిఖీ చేశారు.శాంతిభద్రతల పరిరక్షణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలనీ పేర్కొన్నారు.

నేరాల కట్టడి, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలనీ స్పష్టం చేశారు.మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాల కట్టడికి ప్రతి ఒక్క పోలీస్ అధికారి కృషి చేయాలనీ తెలియజేశారు. సాంకేతిక టెక్నాలజీ పై అవగాహన పెంచుకుంటూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలనీ చెప్పారు.అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాల కట్టడికి గట్టి చర్యలను తీసుకోవాలనీ ఆదేశించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదారులకు భరోసా కలిగేలా విధులు ఉండాలనీ తెలిపారు.విధి నిర్వహణలో అలసత్వం వహించిన సిబ్బందిపై శాఖపరమైన చర్యలను తీసుకుంటామని ఆయన వివరించారు.సాధారణ తనిఖీలలో భాగంగా సబ్ – డివిజన్లోని వలేటివారిపాలెం, లింగసముద్రం,కందుకూరు టౌన్, కందుకూరు రూరల్, గుడ్లూరు పోలీస్ స్టేషన్ లను, గుడ్లూరు సర్కిల్ కార్యాలయం కందుకూరు సబ్ డివిజన్ కార్యాలయమును సందర్శించి, స్టేషన్ స్థితిగతులు సిబ్బంది పని తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణం, వివిధ గదులు, మహిళా సహాయక కేంద్రం, రిసెప్షన్ కౌంటర్‌తో పాటు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ నిర్వహణకు సంబంధించిన రికార్డులు, సీడీ ఫైల్స్ సహా పలు రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణ, నేర నివారణకు చేపడుతున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని పలు సూచనలునుచేశారు. పోలీస్ స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితిగతులను పరిశీలించి, వాటి దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి ఫిర్యాదుదారులకు త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు.

ప్రతి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను సీ.డి. ఫైల్‌లో సక్రమంగా నమోదు చేసి దర్యాప్తు ప్రక్రియ సజావుగా సాగేలా, దర్యాప్తు నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుచుకునే విధంగా చర్యలను తీసుకోవాలని సూచించారు. కొత్త చట్టాలప్రకారం రిజిస్టర్ లను కొత్త ప్రోపార్మా ప్రకారం జాగ్రత్తగానిర్వహించాలన్నారు.

ప్రతి స్టేషన్ పరిధిలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న నేరాలకు సంబంధించిన ఫిర్యాదులపై అలసత్వం ప్రదర్శించకుండా, వాటిపై విచారణ వేగవంతం చేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలనీ అన్నారు.

శక్తి టీములు, మహిళా పోలీస్‌లు, డ్వాక్రా మహిళలు సమన్వయంతో మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కులు, రక్షణ చట్టాలు, శక్తి యాప్ గురించి వివరించాలని, శక్తి టీమ్ సభ్యులు, గ్రామ పోలీసులతో కలిసి సమావేశాలు నిర్వహించాలని సూచించారు. మహిళాలు, పిల్లలు భద్రతాకు శక్తి టీములు సమర్ధవంతంగా విధులు నిర్వహించే విధంగా సైబర్ నేరాలు, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపడుతూ నిరంతరం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను, జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రదేశాలను బ్లాక్ స్పార్ట్స్ గా గుర్తించి ఆ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, బారికేడ్స్, రేడియం స్టిక్కర్స్ తో కూడిన డ్రమ్ములు ఏర్పాటుచేసి ప్రమాదాల నివారణకు కృషి చేయాలనీ తెలియజేశారు.రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని, వాహనాలు నడిపిటప్పుడు తనపై ఒక కుటుంబం ఆధారపడి ఉండుందని గుర్తుచేస్తుకోవాలని, హెల్మెట్ ధరించాలని, మద్యం తగి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రకారం వాహనాలు నడపటంతోపాటు ప్రజలలో మార్పు వచ్చినపుడు రోడ్డు ప్రమాదాలు

తగ్గుతాయన్నారు.ఎన్ఫోర్స్మెంట్ ను సమర్ధవంతంగా

నిర్వహించాలన్నారు.బహిరంగ మద్యపానం జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అవసరమైన తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలను తీసుకోవాలని ఆదేశించారు. బహిరంగ మద్యపానాన్ని నియంత్రించడం ద్వారా నేరాల శాతం గణనీయంగా తగ్గుతుందన్నారు. ఇప్పటి వరకు కందుకూరు టౌన్ పరిధిలో 16 బహిరంగ ప్రదేశాలను పోలీసు, స్థానిక ప్రజలు శుభ్రం చేసినట్లు తెలిపారు. కేసుల దర్యాప్తులో సిబ్బందిని భాగస్వాములను చేసి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని సూచించారు. పాత నేరస్థులు, అనుమానితులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి జీవన విధానం తదితర విషయాలను తెలుసుకోవాలని, వారి కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక/చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా ఉంచాలనిఅధికారులనుఆదేశించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వహించేలా సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజు పై అధికారుల నుంచి వచ్చే ఆదేశాలను క్రింది స్థాయి సిబ్బందికి సమర్థంగా తెలియజేయాలని, ఆదేశాలకు అనుగుణంగా సిబ్బంది విధులు నిర్వర్తించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు.

విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజు గ్రామా/వార్డులకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ఆయన వెంట కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం, గుడ్లూరు సీఐ జి.మంగారావు, కందుకూరు సీఐ .అన్వర్ బాషా, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, సబ్ డివిజన్ ఎస్సై లు మరిది నాయుడు, శివ నాగరాజు, బాలకృష్ణ వి.వెంకటరావు , సిబ్బంది ఉన్నారు.

# అంబటి రాంబాబుకు 14 రోజుల రిమాండ్



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 02** మాజీ మంత్రి అంబటి రాంబాబుకు గుంటూరు మొబైల్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో పోలీసులు శనివారం రాత్రి ఆయనను అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.విషయంలోకి వెళితే.. గుంటూరు అమరావతి రోడ్డులోని గోరంట్ల వద్ద శుక్రవారం తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యి కల్తీ అంశంపై 'మహాపాపం' పేరుతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వద్దకు వెళ్లిన అంబటి రాంబాబు.. 24 గంటల్లో ఫ్లెక్సీ తొలగించాలని హెచ్చరించారు. శనివారం ఉదయం గోరంట్లలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం అదే మార్గంలో కారులో వెళ్తుండగా టీడీపీ శ్రేణులు అంబటిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఆగ్రహించిన అంబటి రాంబాబు కారులో నుంచే తీవ్ర అసభ్య పదజాలంతో దూషించారు. ఆయన చేసిన వ్యాఖ్యలు కారులో ఉన్నవారు వీడియోగా రికార్డు చేయడంతో అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కూటమి శ్రేణులు కారుపై కర్రలు, పిడిగుద్దులతో దాడి చేశాయి. అక్కడి నుంచి వెళ్లాలని పోలీసులు సూచించినా అంబటి వినిపించుకోకుండా మళ్లీ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. కారులో నుంచి దిగేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. చివరకు అద్దం దించి సీఎం చంద్రబాబుపై తీవ్ర పరుష పదజాలంతో దూషించినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ ఘటనతో రాష్ట్రవ్యాప్తంగా కూటమి శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. గుంటూరు సిద్ధార్థనగర్‌లో అంబటి రాంబాబు నివాసం, కార్యాలయంపై శనివారం సాయంత్రం దాడులు జరగడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అంబటిపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ పలుచోట్ల పోలీస్ స్టేషన్‌లలో ఫిర్యాదులు నమోదయ్యాయి. ఈ క్రమంలోనే గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, నల్లపాడు ఎస్సై కె. రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా అంబటిపై కేసులు నమోదు చేసిన పోలీసులు.. శనివారం రాత్రి 10.45 గంటల సమయంలో ఆయనను అరెస్టు చేశారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు ఆయనను తరలించారు. విచారణ, వైద్య పరీక్షల అనంతరం ఆదివారం రాత్రి న్యాయాధికారి ముందు అంబటిని పోలీసులు హాజరుపర్చగా, ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయాధికారి 14 రోజులు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. న్యాయాధికారి ఆదేశాలతో అంబటి రాంబాబును పోలీసులు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించారు.

# వైసీపీ నేతలపై దాడులపై తాడేపల్లిలో అత్యవసర భేటీ

**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 02** తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల నేతలతో పార్టీ ముఖ్య నేతలు సజ్జల రామకృష్ణారెడ్డి, బొత్స సత్యనారాయణ అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో వైసీపీ నేతలపై జరుగుతున్న దాడులు, శాంతిభద్రతల పరిస్థితిపై చర్చించారు. తిరుమల ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య విలువల పరిరక్షణతో పాటు, కూటమి ప్రభుత్వ ఆగడాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించారు.అలాగే తిరుమల ప్రతిష్టను దిగజార్చే విధంగా జరుగుతున్న చర్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు వైసీపీ నేతలు... ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన అవసరం ఉందని, ప్రతిపక్ష నేతలపై జరుగుతున్న దాడులను అడ్డుకునేందుకు పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు జరిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ఆగడాలను నిలువరించాల్సిన అవసరం ఉందని నేతలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. ప్రజల్లోకి బలంగా వెళ్లి వాస్తవాలను వివరించడంతో పాటు పార్టీ నేతలకు భద్రత కల్పించేలా పోరాటం కొనసాగించాలని నిర్ణయించారు. కాగా, మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్.. ఆ తర్వాత.. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు.. వారిపై కేసులు.. ఇలా రాష్ట్రంలో పొలిటికల్ హీట్ కొనసాగుతోన్న విషయం విదితమే.

# ఐఐటి - మద్రాస్ నుంచి ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడికి అరుదైన గౌరవం



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:** ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ , కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ యిక్కుర్తి రామ కోటేశ్వరరావు కి ఐఐటీ, మద్రాస్ ఆధ్వర్యంలోని జాతీయ సాంకేతిక పరిజ్ఞాన ఆధారిత అభ్యాస కార్యక్రమం ద్వారా మూడు విశిష్ట గౌరవాలు లభించాయి. ఈ గౌరవాలను ఐఐటీ మద్రాస్ ప్రాంగణంలో ఆయన స్వయంగాస్వీకరించారు. 2025 జూలై నుండి డిసెంబర్ వరకు జరిగిన విద్యా కాలంలో ఆయన మొత్తం 11 సర్టిఫికేషన్లు విజయవంతంగా పూర్తి చేసి, ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. నిరంతర అధ్యయనం, క్రమశిక్షణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై లోతైన ఆసక్తి వంటి లక్షణాల కారణంగా ఆయనకు "ఎన్‌పీటీఈఎల్ బిలీవర్", "ఎన్‌పీటీఈఎల్ ఎన్థూసియస్ట్", "ఎన్‌పీటీఈఎల్ డిసిప్లెన్ స్టార్" అనే మూడు ప్రతిష్టాత్మక బిరుదులు 2026 జనవరి 1న ప్రదానం చేయబడ్డాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ డా. కె. విజయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, రామ కోటేశ్వరరావు సాధన సంస్థకు గర్వకారణమని పేర్కొన్నారు. అధ్యాపకులు నిరంతరం కొత్త విషయాలు నేర్చుకోవడం వల్ల విద్యార్థులకు సమకాలీన, నాణ్యమైన బోధన అందుతుందని తెలిపారు. ఇలాంటి విజయాలు సంస్థ విద్యా దృష్టికోణాన్ని ప్రతిబింబిస్తాయని, అధ్యాపకుల ప్రతిభను వెలికి తీసే వాతావరణం కళాశాలలో ఉందని ఆయన పేర్కొన్నారు. అలాగే, నూతన సాంకేతిక పరిజ్ఞానాలను బోధనలో అనుసంధానం చేయడంలో మా సంస్థ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు. డా. సి. హెచ్. రవి కుమార్ మాట్లాడుతూ, రామ కోటేశ్వరరావు కృషి ఇతర అధ్యాపకులు విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని అభినందించారు. వైస్ ప్రిన్సిపల్ వి. హరి బాబు మాట్లాడుతూ, ఇలాంటి విజయాలు కళాశాల విద్యా వాతావరణాన్ని మరింత సమృద్ధిగా మార్చుతున్నాయని తెలిపారు. అధ్యాపకుల జ్ఞానాభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రిన్సిపల్ డా. సి. హెచ్. రవి కుమార్, వైస్ ప్రిన్సిపల్ వి. హరి బాబు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు రామ కోటేశ్వరరావుని అభినందిస్తూ, ఈ విజయంతో కళాశాల పేరు మరింత ప్రఖ్యాతి పొందిందని పేర్కొన్నారు. ఇలాంటి ప్రతిభావంతులైన అధ్యాపకుల సాధనలు విద్యా నాణ్యతను పెంపొందించడమే కాక, విద్యార్థుల్లో ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలుస్తున్నాయి.

# సకాలంలో సర్వేను పూర్తి చేయాలి.. ఎంపీడీవో శంకర రావు



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** సోమవారంనుంచి బుధవారం వరకు సర్వే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమముజరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగముగా స్వర్ణ గ్రామం లో పనిచేసే ప్రతి ఒక్కరూ సర్వేలో పాల్గొని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సిబ్బందినీ ఎంపీడీవో వై. శంకర రావు ఆదేశించారు. ఈ సర్వే ను పరిశీలించుటకు ప్రతి స్వర్ణ గ్రామం నకు ఒక స్పెషల్ అధికారి ను నియమించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా బడేవారిపాలెం నేకు నాంపురం, పోలినేని పాలెం , అంక భూపాలపురంలోస్వర్ణ గ్రామం లలో జరుగుచున్న సర్వే ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలునారాయణరావు, రాంబాబు పంచాయితీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలి-!

**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జనార్ధన కాలనీ సచివాలయం ఆరో వార్డు సచివాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ( కరువు పని) పట్టణ ప్రాంతాలలో అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వ అమలు చేయబోతున్న నాలుగు లేబర్ చట్టాల అమలు నిలిపివేయాలని జనార్దన్ కాలనీ సచివాలయం ఆరో వార్డు సచివాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది జనార్దన్ కాలనీ, సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలోసిపిఎం పట్టణ కమిటీ నాయకులు ఎస్.కె మున్వర్ సుల్తానా మాట్లాడుతూ గిరిజన సంఘం జనార్దన్ కాలనీ ఉప్పు చెరువు ఏరియాలో ఉన్న మహిళలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని కరువు పనిని పట్టణ ప్రాంతాల్లో కూడా పెట్టడం వల్ల ఆ కుటుంబాలకు ఆర్థిక భరోసా ఉంటుందని పట్టణ ప్రాంతాల్లో కరువు పనిని మొదలు పెట్టాలని కోరారు ఆరవ వార్డు సచివాలయం నందు సిపిఎం పట్టణ కార్యదర్శి ఎస్ఐ గౌస్ మాట్లాడుతూ గతంలో మహిళలకు ఇంటి వద్దనే ఉపాధి ఉండేదని ఇప్పుడు షాపింగ్ మాల్స్ వచ్చిన తర్వాత ఉపాధి దొరక్కుండా పోతుందని పట్టణ ప్రాంతాల్లో మహాత్మా గాంధీ ఉపాధి పనులను ప్రారంభించడం వల్ల కుటుంబాలకు ఆర్థిక ఇబ్బంది లేకుండా చేదోడు వాదోడుగా ఉంటుందని తెలిపారు అదే సందర్భంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న నాలుగు



లేబర్ చట్టాల్ని నిలిపివేయాలని ఈ చట్టాల వల్ల ప్రజలకుపేదలకు కార్మికులకు శ్రామికులకు పని డిమాండ్ లేకుండా పోతుందని తెలిపారు అనంతరం సచివాలయం అడ్మిన్ కు వినతి పత్రాలను అందజేశారు.
ఈ కార్యక్రమంలో సిఐటియు కందుకూరు పట్టణ కార్యదర్శి ఎస్కె సల్మా మహిళా సంఘం పట్టణ కార్యదర్శి ఎస్కె మల్లిక పార్టీ ప్రజాసంఘాల బాధ్యులు టి వెంకట్రావు ఏం పేతురు కాశమ్మ ధనలక్ష్మి మహబూబ్ జాన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాయమ్మ కుటుంబ సభ్యులకు రూ 3 చెక్కు అందజేత! మంత్రిడిబివి స్వామి



**ఒంగోలు క్రైం కౌంటర్ ప్రతినిధి,** వైసీపీ పాలనలో వైసీపీ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన టంగుటూరు మండలం లోని రాయవారిపాలెం గ్రామంలో అంగన్వాడీ టీచర్ హనుమాయమ్మ కుటుంబ సభ్యులకు తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వం తరుపున రూ. 3 లక్షల రూపాయలు ఆర్థిక సాయం మంత్రి డా. డోలా బాల వీరాంజనేయ స్వామి చెక్కును సోమవారం అందజేశారు.

# పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ హర్షవర్ధన్ రాజు




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,** వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ ను తనిఖీ ఎస్పీ హర్షవర్ధన్ రాజు సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డిఎస్పి బాల సుబ్రహ్మణ్యం, గుడ్లూరు సిఐ మంగారావు, ఎస్ఐ మరిది నాయుడు ఏఎస్ఐ బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు,** ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వరరావు స్థానిక ఆర్ అండ్ బి గెస్టహౌస్ లో సోమవారంమర్యా దపూర్వకంగా కలిశారు. కందుకూరు కు వచ్చిన ఆయనకుపూల బుకేతో స్వాగతం పలికారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య, శాంతిభద్రతలపై కొద్దిసేపు ఇద్దరు చర్చించుకున్నారు.

# సమీక్ష సమావేశము



**ఒంగోలు క్రైశీ కౌంటర్ ప్రతినిధి,** ఢిల్లీ లోపార్లమెంట్ హాల్ లో గృహ పట్టణవ్యవహారాల కమిటీ చైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు , అధికార ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబటి రాంబాబు వాడిన భాషపై పురందేశ్వరి తీవ్ర అభ్యంతరం

చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలపై రాజమండ్రి బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి స్పందించారు. ముఖ్యమంత్రిని, ఆయన తల్లిని కించపరిచేలా అంబటి చేసిన వ్యాఖ్యలను సభ్య సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించదని ఆమె స్పష్టం చేశారు. అంబటి రాంబాబు గారు వాడిన భాష సభ్య సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ స్వీకరించదు. ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని వ్యక్తిగతంగా దూషించడం, అంతేకాకుండా వారి తల్లిని అవమానించడం అత్యంత ఖండనీయమైన చర్య. రాజకీయాలలో వాదనలు, విమర్శలు సహజం. కానీ అవి వ్యక్తిగత దూషణల స్థాయికి దిగజారకూడదు. ప్రజలు నాయకుల నుంచి విలువలతో కూడిన రాజకీయాలను ఆశిస్తున్నారు. ఇలాంటి వ్యాఖ్యలు సమాజంలో అసహనం పెంచుతాయి. అందువల్ల బాధ్యత గల నాయకులు తమ మాటల్లో సంయమనం పాటించి, గౌరవప్రదమైన రాజకీయ సంస్కృతిని కాపాడాలి అని పురందేశ్వరి హితవు పలికారు.

# విద్యార్థులు కు ప్యాడ్ లు పెన్నులు అంద జేత-కామినేని అశోక్, మేకల అశోక్

**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరు మాల్యాద్రి,** రానున్న పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో 10వ తరగతి విద్యార్థులకు గౌరవ శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరావు అశీసులతో ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులకు కామినేని అశోక్,ఎంపీడీఓ, శంకర్ రావు ,ప్రిన్సిపాల్ , కామినేని వీరయ్య, మేకల అశోక్ చేతుల మీదుగా ప్యాడ్ లు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా కామినేని అశోక్ మాట్లాడుతూ, పరీక్షలు కు హాజరు అవుతున్న విద్యార్థుల కు శుభాకాంక్షలను తెలియజేసారు. మనసులో ఎటువంటి భయం లేకుండా, ప్రశాంతం గా పరీక్షలు రాయాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కామినేని అశోక్, కామినేని వీరయ్య, మేకల అశోక్, పాల్గొన్నారు.



# సినిమా




## ఈ జబర్దస్త్ కమెడియన్ గ్రేట్ అబ్బా!

జబర్దస్త్ కామెడీ షో ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చింది. పేదరికంలో మగ్గుతున్న వారిని కోటీశ్వరులుగా మార్చేసింది. గతంలో జబర్దస్త్ లో స్కిట్స్ చేసిన సుడిగాలి సుధీర్, బలగం వేణు, రామ్ ప్రసాద్, గెటప్ శీను, రాకింగ్ రాకేష్, ధనాధన్ ధన్ రాజ్, అదిరే అభి, జీవన్, రాకెట్ రాఘవ తదితరులు ఇప్పుడు సినిమాలతో బిజీగా ఉంటున్నారు. హీరోలు, సహాయక నటులుగా, కమెడియన్లుగా, నిర్మాతలుగా, డైరెక్టర్లుగా దూసుకుపోతున్నారు. అంతేకాదు వీరు ఇప్పుడు తమ ట్యాలెంట్ కు తగ్గట్టుగానే రెమ్యునరేషన్లు తీసుకుంటున్నారు. ఒకప్పుడు తినడానికి తిండి కూడా లేక ఇబ్బందులు పడిన వారు కూడా ఇప్పుడు కోటీ శ్వరులుగా సెలబ్రిటీ లైఫ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఒక జబర్దస్త్ కమెడియన్ తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల కోసం ఒక మంచి పని చేసి అందరి మన్ననలు అందుకుంటున్నాడు. రోడ్డు సౌకర్యం లేని తన సొంతూరిలో తల్లిదండ్రులకు రూ. 2 కోట్లు ఖర్చు పెట్టి ఇల్లు కట్టించాడు. ఇంతకీ అతనెవరు? పల్లెటూరిలో అంత ఖర్చుపెట్టి ఎందుకు ఇల్లు కట్టించాడో తెలుసుకుందాం రండి.

జబర్దస్త్ కామెడీ షోతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వారిలో చమ్మక్ చంద్ర ఒకడు. అతని స్కిట్స్ కు చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ముఖ్యంగా లేడీ గెటప్పుల్లో చమ్మక్ చంద్ర చేసిన సందడిని ఎవరూ అంత ఈజీగా మర్చిపోలేరు. ప్రస్తుతం వెండితెరపై కమెడియన్ గా, సహాయక నటుడిగా మెరుస్తోన్న చమ్మక్ చంద్ర ఆ మధ్యన ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇదే సందర్భంగా తన తల్లిదండ్రుల గురించి చెబుతూ ఎమోషనల్ అయ్యాడు.'నా చిన్నప్పటి నుంచి అమ్మానాన్న కష్టపడటమే నేను చూశాను. అందుకే ఆ ఊర్లోనే వాళ్లు ఉన్నంత వరకూ హ్యాపీగా ఉండానుకున్నాను. ఏ లోటు లేకుండా హాయిగా ఉండాలనుకున్నాను. అందుకే రూ. 2 కోట్లు ఖర్చు పెట్టి మా ఊరిలోనే ఇల్లు కట్టాను. ఇప్పటికీ.. మా ఊరికి కనీసం బస్సు సౌకర్యం కూడా లేదు' అని చమ్మక్ చంద్ర చెప్పుకొచ్చాడు.





## ఆరోగ్యానికి అమృతం లాంటి పండు.

మనం సపోటాను సాధారణ పండుగానే తీసుకుంటాం. కానీ, సపోటా వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి చాలా మందికి తెలియకపోవచ్చు. పోషకాలతో నిండిన ఈ పండు మనకు చాలా సులభంగా దొరుకుతుంది. దుకాణాల్లోనే కాదు, చాలా ఇళ్లలో కూడా ఇది సాధారణంగా కనిపిస్తుంది. అయినప్పటికీ, సపోటా యొక్క నిజమైన ఆరోగ్య ప్రయోజనాలు చాలామందికి ఇంకా తెలియవు. సపోటాను పచ్చిగా తినవచ్చు లేదా రసంగా తీసుకోవచ్చు. ప్రతిరోజూ ఆహారంలో సరైన మోతాదులో సపోటాను చేర్చుకుంటే, అనేక ఆరోగ్య సమస్యలను నియంత్రించుకోవచ్చు అని నిపుణులు చెబుతున్నారు.

ప్రతిరోజూ సపోటా తింటే కలిగే లాభాలు

మన రోజువారీ ఆహారంలో సపోటాను చేర్చుకోవడం వల్ల శరీరానికి అవసరమైన అనేక పోషకాలు అందుతాయి. ముఖ్యంగా ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. వారానికి కనీసం మూడు సార్లు సపోటా తినడం వల్ల మలబద్ధకం సమస్యలు తగ్గుతాయి. జీర్ణ సంబంధిత ఇబ్బందులు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి మేలు

సపోటాలో పొటాషియం, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉన్నాయి. ఇవి రక్త ప్రసరణను మెరుగుపరచి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా ఇవి సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

కంటి చూపు, చర్మ సంరక్షణకు ఉపయోగకరం

కంటి సమస్యలు ఉన్నవారికి సపోటా మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఏ కంటి చూపును మెరుగుపరుస్తుంది. అదేవిధంగా, విటమిన్ చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. చర్మం మెరిసేలా ఉండేందుకు సపోటా తోడ్పడుతుంది.

రోగనిరోధక శక్తి పెరుగుదల

సపోటాలో విటమిన్ , యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. తరచూ అలసట, నీరసం అనుభవించే వారికి ఇది మంచి శక్తినిచ్చే పండు. రోజూ సపోటా తినడం వల్ల శరీరం ఉత్సాహంగా ఉంటుంది.

రోజుకు ఎన్ని సపోటా తినాలి?

నిపుణుల సూచనల ప్రకారం, రోజుకు 1 నుంచి 2 మధ్యతరహా సపోటాలు తినవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు కూడా పరిమిత మోతాదులో, వైద్యుల సలహాతో సపోటాను తీసుకోవచ్చు. మొత్తానికి, తక్కువ ఖర్చుతో సులభంగా లభించే సపోటా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కాబట్టి, మీ రోజువారీ ఆహారంలో ఈ పోషక విలువల పండును తప్పక చేర్చుకోండి.



## ఇదీ తులసి రహస్యం..

తులసి మొక్కలో పోషకాలతోపాటు అపారమైన ఔషధ గుణాలు దాగున్నాయి.. హిందూ సంస్కృతిలో పవిత్రమైనదిగా పూజిస్తారు. తులసి ఆకులు, కాండం, వేరుతో సహా అన్ని భాగాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. తులసిని అడాప్టోజెన్‌గా పరిగణిస్తారు.. ఇది మీ శరీరం ఒత్తిడికి అనుగుణంగా, మానసిక సమతుల్యతను ప్రోత్సహించే ఒక సహజ పదార్థం. శరీరం సాధారణ స్థితికి తీసుకు రావడానికి సహాయపడే ప్రత్యేకమైన మూలికల మొక్కగా అభివర్ణిస్తారు.. ఆధునిక జీవనశైలిలో పెరిగిన ఒత్తిడిని తగ్గించడంలో ఇది చాలా సహాయపడుతుంది. అందుకే.. దీనిని ఔషధ గుణాలకు నిలయంగా పేర్కొంటారు.. ఉదయాన్నే తులసి ఆకులు రెండు తిన్నా.. టి లేదా కషాయం తాగినా మంచిదని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.. శరీరం నిర్విషీకరణ.. తులసిలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని నిర్విషీకరణ చేసి, హానికరమైన విష రసాయనాల నుండి రక్షిస్తాయి. కొన్ని పరిశోధనల ప్రకారం.. తులసి క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడం ద్వారా క్యాన్సర్‌ను నివారించడంలో సహాయపడుతుంది. తులసి సారం గాయాలను వేగంగా నయం చేయగలదని, వాటి బలాన్ని పెంచుతుందని భావిస్తున్నారు. యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్, శోధ నిరోధక, అనాల్జెసిక్ (నొప్పి నివారణ) లక్షణాలతో, ఇది అంటువ్యాధులకు, గాయాలకు వ్యతిరేకంగా సమర్థవంతంగా పోరాడుతుంది. నోటి పూతలు, కెలాయిడ్లు, పెరిగిన మచ్చలు, మొటిమలను కూడా నివారించడంలో తులసి తోడ్పడుతుంది.

డయాబెటిస్ నియంత్రణ.. రక్తంలో చక్కెర నియంత్రణలో తులసి కీలక పాత్ర పోషిస్తుంది. ప్రీ-డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి, తులసి మొక్కలోని పదార్థాలు రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది బరువు పెరుగుట, అధిక ఇన్సులిన్, అధిక కొలెస్ట్రాల్, ఇన్సులిన్ నిరోధకత, రక్తపోటును తగ్గించడంలో కూడా దోహదపడుతుంది. తులసి జీవక్రియ ఒత్తిడిని లక్ష్యంగా చేసుకుంటుంది.. తద్వారా బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా హృదయ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.

ఒత్తిడి, ఆందోళనను తగ్గిస్తాయి.. తులసిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఒత్తిడి, ఆందోళన, మంటను ఎదుర్కోవడానికి సహాయపడతాయి. ఆర్థరైటిస్ లేదా ఫైబ్రోమయాల్జియా వంటి కీళ్ల నొప్పులతో బాధపడేవారికి ఇది ఉపశమనం కలిగిస్తుంది.

## భారత్-పాక్ మ్యాచ్ లేకపోతే క్రికెట్ దివాళా..

పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న ఒక్క మొండి నిర్ణయం ఇప్పుడు యావత్ క్రికెట్ ప్రపంచాన్ని కుదిపేస్తోంది. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాక్ ప్రకటించడంతో సుమారు రూ.4500 కోట్ల భారీ నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. ఒకానొక దశలో ఈ నష్టం గ్లోబల్ క్రికెట్ ఎకానమీని కుప్పకూల్చేలా ఉందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఫిబ్రవరి 15న శ్రీలంకలో జరగాల్సిన ఈ హై-వోల్టేజ్ మ్యాచ్ రద్దయితే ఎవరెవరికి ఎంత నష్టమో వివరంగా తెలుసుకుందాం.

భారత్ మరియు పాకిస్థాన్ మధ్య జరిగే క్రికెట్ మ్యాచ్ కేవలం ఆట మాత్రమే కాదు, అదొక భారీ వాణిజ్య సామ్రాజ్యం. ఫిబ్రవరి 1న పాక్ ప్రభుత్వం టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో ఆడబోమని చేసిన ప్రకటన ఇప్పుడు ఐసీసీని, బ్రాడ్‌కాస్టర్లను నిద్రపోనివ్వడం లేదు. ఈ ఒక్క మ్యాచ్ విలువ సుమారు 500 మిలియన్ డాలర్లు (రూ.4500 కోట్లు) అని అంచనా. ఇందులో బ్రాడ్‌కాస్టింగ్ హక్కులు, ప్రకటనలు, స్పాన్సర్‌షిప్‌లు, టికెట్ల అమ్మకాలు అన్నీ కలిసి ఉన్నాయి.

ఈ మ్యాచ్ కోసం ప్రకటనల రేట్లు ఆకాశాన్ని తాకుతున్నాయి. కేవలం 10 సెకన్ల అడ్వర్టైజ్‌మెంట్ స్లాట్ ధర రూ.25 లక్షల నుంచి రూ.40 లక్షల వరకు ఉంది. ప్రపంచకప్ మొత్తంలో ఇదే అత్యంత ఖరీదైన స్లాట్. ఈ మ్యాచ్ గనుక జరగకపోతే, కేవలం ప్రకటనల ద్వారా వచ్చే రూ.300 కోట్ల ఆదాయాన్ని బ్రాడ్‌కాస్టర్లు కోల్పోవాల్సి ఉంటుంది. ఇప్పటికే జియోస్టార్ వంటి దిగ్గజ సంస్థలు ఐసీసీని దీనిపై వివరణ కోరుతున్నాయి.

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం ఐసీసీ నుంచి ఏటా 5.75% రెవెన్యూ షేర్ అందుకుంటోంది. అంటే సుమారు రూ.316 కోట్లు. ఒకవేళ పాక్ గనుక భారత్‌తో మ్యాచ్ ఆడకుండా వాకౌట్ చేస్తే, ఐసీసీ ఈ నిధులను నిలిపివేసే అవకాశం ఉంది. ఇది పాక్ క్రికెట్ బోర్డుకు కోలుకోలేని దెబ్బ అవుతుంది. అంతర్జాతీయ నివేదికల ప్రకారం, మ్యాచ్ రద్దయితే భారత్, పాక్ బోర్డులకు చెరో రూ.200 కోట్ల ప్రత్యక్ష నష్టం వాటిల్లుతుంది. భారత్ ఈ నష్టాన్ని తట్టుకోగలదు కానీ, ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌కు ఇది ఆత్మహత్యాసదృశ్యమే.

భారత్-పాక్ మ్యాచ్ ఎక్కడ జరిగినా స్టేడియాలు కిక్కిరిసిపోతాయి. ఫిబ్రవరి 15 మ్యాచ్ కోసం ఇప్పటికే లక్షలాది టికెట్లు అమ్ముడయ్యాయి. మ్యాచ్ రద్దయితే నిర్వాహకులు అభిమానులకు టికెట్ డబ్బులను రీఫండ్ చేయాల్సి ఉంటుంది. ఇది కూడా వందల కోట్ల నష్టంతో కూడుకున్న పని. ఐసీసీ చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా ఒక ముందస్తుగా ప్రకటించిన బహిష్కరణ ఇప్పుడు గ్లోబల్ క్రికెట్ వ్యవస్థను ప్రమాదంలోకి నెట్టింది.

పాకిస్థాన్ నిర్ణయంపై ఐసీసీ తీవ్రంగా స్పందించింది. "ప్రపంచ క్రీడల స్ఫూర్తికి ఇది విరుద్ధం" అని పేర్కొంటూనే, పాక్ క్రికెట్ భవిష్యత్తుపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుందని హెచ్చరించింది. బహుశా పాకిస్థాన్‌ను భవిష్యత్తు టోర్నీల నుంచి నిషేధించడం లేదా భారీ జరిమానాలు విధించడం వంటి చర్యలు ఉండవచ్చు. వచ్చే 24 గంటల్లో పాక్ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే, క్రికెట్ ప్రపంచంలో ఒక భారీ ఆర్థిక విపత్తు తప్పేలా లేదు.



## వార్మప్ మ్యాచులోనే సెంచరీ కొడితే.

టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే భారత కుర్రాళ్లు మైదానంలో పరుగుల విధ్వంసం సృష్టించారు. అమెరికాతో జరిగిన తొలి వార్మప్ మ్యాచ్‌లో ఇండియా-ఎ బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపించారు. ముఖ్యంగా వికెట్ కీపర్ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి సెంచరీ బాదాడు. కెప్టెన్ ఆయుష్ బదోని, తిలక్ వర్మ కూడా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోరును సాధించింది. నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నారాయణ్ జగదీశన్ బ్యాటింగ్ హైలైట్‌గా నిలిచింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన జగదీశన్, అమెరికా బౌలర్లను ఒక ఆట ఆడుకున్నాడు. కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసి తన ఫామ్‌ను చాటుకున్నాడు. అతని మొత్తం ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉన్నాయి. 54 బంతుల్లో 104 పరుగులు చేసిన జగదీశన్, టీ20 ప్రపంచకప్ మెయిన్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయినా, భవిష్యత్తులో తన స్థానం సుస్థిరమని సెలెక్టర్లకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాడు.

సర్జరీ కారణంగా కొన్నాళ్లు ఆటకు దూరమైన తెలుగు తేజం తిలక్ వర్మ, ఈ మ్యాచ్‌తో మైదానంలోకి అడుగుపెట్టాడు. ఫిట్‌నెస్ నిరూపించుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగిన తిలక్, ఏమాత్రం తడబడకుండా ఆడాడు. కేవలం 24 బంతుల్లో 38 పరుగులు చేసి అలరించాడు. ఇందులో 3 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. తిలక్ బ్యాటింగ్ చూస్తుంటే అతను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాడని అర్థమవుతోంది. దీంతో ప్రపంచకప్ మెయిన్ టోర్నీలో అతను టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండటం ఖాయమైంది.జట్టు కెప్టెన్ ఆయుష్ బదోని క్రీజులోకి రాగానే మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన బదోని, అమెరికా బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. 4 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 26 బంతుల్లోనే 60 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మరోవైపు ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య కూడా 13 బంతుల్లో 28 పరుగులతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. వీరి విధ్వంసకర ఇన్నింగ్స్‌ల వల్ల ఇండియా-ఎ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 238 పరుగుల పర్వత సమానమైన స్కోరును బోర్డుపై ఉంచింది.



Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com